క్షేత్రస్థాయి పరిశీలనకు సిద్ధం

- ముగిసిన భూభారతి గ్రామసభలు
- ఆర్మూర్ డివిజన్‌లో భూ సమస్యలపై 13 వేలకు పైగా వినతులు
- వాటి పరిష్కారానికి నిర్ణయం తీసుకోనున్న అధికారులు

మోర్తాడ్(బాల్కొండ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న భూభారతి అమలులో భాగంగా గ్రామాలలో సభల నిర్వహణ శుక్రవారంతో ముగిసింది. ఆర్మూర్ డివిజన్‌లోని అన్ని గ్రామాలలో గ్రామసభలు పూర్తికాగా, ఇప్పటి వరకు 13 వేలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికార యంత్రాంగం స్వీకరించింది. శనివారం నుంచి వినతులకు సంబంధించి నోటీసులను జారీచేసి క్షేత్రస్థాయిలో పరిశీలనకు అధికారులు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలకు పరిష్కారం చూపనున్నారు.

నిరంతర ప్రక్రియ


పాలెంలో వినతుల స్వీకరణను పరిశీలిస్తున్న ఆర్డీవో (ఫైల్)

భూ సమస్యలకు ధరణి వెబ్‌పోర్టల్ పరిష్కారం చూపకపోవడంతో తాము అధికారంలోకి రాగానే ప్రక్షాళన చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందుగా ఎన్నోమార్లు ప్రకటించారు. అందులో భాగంగా భూ భారతిని ఆలస్యంగా అమలులోకి తీసుకొచ్చినా భూ సమస్యలను మాత్రం వేగంగా పరిష్కరించాలని నిర్ణయించారు. మొదట్లో రాష్ట్రస్థాయిలో మూడు మండలాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా, రెండో విడతలో ఒక్కో డివిజన్‌కు ఒక మండలాన్ని ఎంచుకున్నారు. భూ భారతి పోర్టల్ విజయవంతం కావడంతో మండలస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఆ తర్వాత రెవెన్యూ గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. కాగా, గ్రామసభలు ముగిసిన తర్వాత కూడా ఎవరైనా దరఖాస్తు సమర్పించాల్సి ఉంటే మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాల్సి ఉంటుంది. భూ భారతిలో భూ సమస్యలపై వినతుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని అధికారులు చెబుతున్నారు.

దరఖాస్తుదారులకు సమాచారం ఇస్తున్నాం

భూ సమస్యలపై వినతిపత్రాలను అందించిన వారికి నోటీసులు ఇచ్చి క్షేత్రస్థాయిలో మా శాఖ అధికారులు పరిశీలన చేయనున్నారు. భూమి సమస్య ఎలాంటిది, ఏ విధమైన పరిష్కారం చూపాలి. మళ్లీ ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండటానికి శాశ్వత పరిష్కారం చూపడానికే ప్రాధాన్యత ఇవ్వనున్నాం. – రాజుగౌడ్, ఆర్‌డీవో, ఆర్మూర్

తనువు, మనసును ఏకం చేసేదే యోగా

యోగా సాధనతో మానసిక, శారీరక దుగ్మతలు మటుమాయం

ఆర్మూర్: నిత్య సాధనతో తనువు, మనసును ఏకం చేయగల శక్తి యోగాకు ఉంది. జిమ్నాస్టిక్ ఈజ్ మదర్ ఆఫ్ గేమ్స్ అనుకునే వారుంటారు కాని అలాంటి జిమ్నాస్టిక్‌కు యోగాను మదర్‌గా ప్రాచీన కాలం నుంచి గుర్తించారని యోగా క్రీడాకారులు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇతర క్రీడల్లో శిక్షణకు, పోటీల సమయంలో మౌళిక సదుపాయాలు అవసరం ఉంటుంది. కానీ ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకుండా కేవలం శిక్షకుని సహకారంతో యోగా క్రీడను సాధన చేయొచ్చు. యోగా సాధనతో విద్యార్థులు త మలోని నెగెటివ్ ఆలోచనలు వదిలి పాజిటివ్ ఆలోచనలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని యోగా గురువులు పేర్కొంటున్నారు. యోగాకు ఖర్చుతో కూడిన మౌలిక సదుపాయల అవసరం ఏమాత్రం లేకపోవడం కలిసి వచ్చే అంశం. ఇప్పటికే ఎందరో యోగా గురువులు యోగా సాధన ద్వారా క్యాన్సర్, షుగర్, బీపీ తదితర వ్యాధులను జయించవచ్చని ప్రయోగాత్మకంగా రుజువు చేశారు. యోగా గురువులు చెప్పిన మాటలను అక్షరాల పాటిస్తే యోగా సాధనతో విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయవచ్చని ప్రయోగాత్మకంగా రుజువు చేస్తున్నారు జిల్లా కేంద్రానికి చెందిన యోగా శిక్షకురాలు సంగీత. ఈ శిక్షకురాలి పర్యవేక్షణలో యోగా పోటీల్లో విద్యార్థులు చేస్తున్న ప్రదర్శన చూపరులను అబ్బుర పరుస్తున్నాయి. అంతే కాకుండా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులు జిల్లాలో ఎందరో ఉన్నారు.


ఆర్మూర్‌లో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు (ఫైల్)

ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది

యోగా సాధనతో ఎంతటి సమస్యనైనా ఎదుర్కొనే ఆత్మస్థైర్యం అలవడుతుంది. యోగాను ఇష్టపడి సాధన చేస్తే అటు చదువుతో పాటు అన్ని రంగాల్లో ఏకాగ్రత పెరుతుంది. విద్యార్థి దశ నుంచి యోగా సాధనతో విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుంది. – సంగీత, యోగా శిక్షకురాలు, నిజామాబాద్

క్లుప్తంగా

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

మోర్తాడ్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇప్పటి నుంచే కఠిన చర్యలు తీసుకోవాలని భీమ్‌గల్ ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ సూచించారు. శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణపై గ్రామాల కార్యదర్శులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో ఆయన మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం ముగిసేవరకూ ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శివకృష్ణ, వైద్యాధికారి అజయ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, ఎంపీవో చరణ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రెంజల్: నెల వారి మరమ్మతు పనుల్లో భాగంగా శనివారం నందిపేట్, మాక్లూర్, నవీపేట్ మండలాల పరిధిలోని 33/11 కేవీ ఉపకేంద్రాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో..

బోధన్: ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సబ్ డివిజన్ ఇంజినీర్ ప్రభాకర్ తెలిపారు. బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి, కల్దుర్కి, రెంజల్ మండలంలోని నీలా, ఎడపల్లి మండలంలోని ఏఆర్ క్యాంప్ గ్రామాల్లో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: విద్యుత్ ఉప కేంద్రాల్లో నెలవారి మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నిజామాబాద్ డివిజనల్ అధికారి ఎం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. మాక్లూర్, నవీపేట్ మండలాల్లోని సబ్‌స్టేషన్ల సాయంత్రం 3 నుంచి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు.

సభలను విజయవంతం చేయాలి

రెంజల్: జిల్లా కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ కోరారు. నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామంలో శుక్రవారం బీడీ కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు రోజుల పాటు జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మహాసభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో వెంకటి, సాయిరెడ్డి, సుజాత, లింబాద్రి, రమ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పోలీస్

రెంజల్: మండలంలోని అభంగపట్నంలో శుక్రవారం ప్రజల వద్దకే పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ డ్యూటీలో భాగంగా రోల్ కాల్ నిర్వహించి ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామంలో ఫూట్ పెట్రోలింగ్ నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన గురించి అవగాహన కల్పించారు.

రహత్‌నగర్‌లో రచ్చబండ

మోర్తాడ్: భీమ్‌గల్ మండలం రహత్‌నగర్‌లో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆదేశం మేరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు ఆరె రవీందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు లింబాద్రి నాయక్, రమావత్ వెంకటేష్, యోగేశ్వర్ నర్సయ్య, సంధ్యరాజు, తోట గంగాధర్, బూక్య మోహన్, ఈర్ల మహేందర్, రామకృష్ణ, గణపతి, ధోని నాయక్, సంతోష్, లింబాద్రి, నవతేజ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మానవహారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

నందిపేట్: మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంజూరు పత్రాలను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, అశోక్ గౌడ్, లింగం, ఖదీర్, నాయకులు పాల్గొన్నారు

కంట్రోలర్ నియామకం

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో ఆర్మూర్ డిపో నుంచి ఓ కంట్రోలర్ శుక్రవారం నియామకం అయ్యారు. గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకుండా వెళ్లడంపై స్థానికులు ఆర్మూర్ డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు కంట్రోలర్‌ను నియమించారు. సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి మల్లారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. రజనీష్ కిరాడ్, రాసానంద్, పిట్ల శశిధర్, పుష్కర్ రావు, లక్ష్మీనారాయణ, దేవి, రాము, ఖాందేశ్ సత్యం పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణా కార్యక్రమాలు

కమ్మర్‌పల్లి: మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న సదుద్దేశంతో గ్రామ సమాఖ్య పాలక వర్గ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐకేపీ శిక్షణ కేంద్రంలో మండలంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరైన 29 గ్రామ సమాఖ్యల పాలకవర్గ సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సామాజిక కార్యకర్తల పేరుతో సీఆర్పీలను ఎంపిక చేసి వారికి హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి నాణ్యమైన శిక్షణను అందించారని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సీనియర్ మహిళా సంఘ సభ్యులు అంజలి, లత, సీసీలు రవికుమార్ శ్రీనివాస్, నవీన్, భాగ్యలక్ష్మి, పీరియ, అలేఖ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కమల, వాసవి, రోజా రాణి, ధనలక్ష్మి, అనసూయ, సత్తెమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఎం కుంట గంగాధర్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

డొంకేశ్వర్: ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిసెరం భూమేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దత్తాపూర్, మారంపల్లి గ్రామాల్లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో చిన్న భూమన్న, మూడ్ సుదర్శన్, వైఎస్ గంగాధర్, సుంకరి రాజు, సుమన్ నాయక్, స్రవంతి పాల్గొన్నారు.

అంకాపూర్‌లో..

పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావు, మాజీ ఎంపీటీసీ ఎంసీ గంగారెడ్డి, గోపాల్, గంగామోహన్, సుజన్, అక్షయ్, రమేశ్, నర్సయ్య, కే కిషన్, ముభీం పాషా, ఎస్‌కే జుల్ఫర్, భాస్కర్, శ్రీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


అంకాపూర్‌లో చెక్కులు అందజేస్తున్న చంద్రమోహన్

నందిపేట్: మండలంలోని వెల్మల్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెల్మల్ గోపి, మాజీ సర్పంచ్ మచ్చర్ల గంగామణి, నాయకులు మచ్చర్ల గంగారాం, రాజేంద్ర, సురేశ్, మల్లేశ్, ముత్యం పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల కోసం జాగృతి పోరాటం

రుద్రూర్: బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో తెలంగాణ జాగృతి పోరాడుతుందని తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో మండల కన్వీనర్ గాండ్ల మధు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాజకీయంగా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అసెంబ్లీ గడప తొక్కని అనేక బీసీ కులాలు ఇంకా రాజకీయంగా వెనకబడి ఉన్నాయని అన్నారు. బీసీల అభ్యున్నతికి తెలంగాణ జాగృతి కన్వీనర్ కవిత ఆధ్వర్యంలో పోరాడుతున్నామన్నారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా వచ్చే నెల 17న చేపట్టే రైలు రోకో కార్యక్రమానికి బీసీ విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య మండల కన్వీనర్‌గా సిరిగాద శేఖర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మధు, అహుతి కుమార్, కె శంకర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, నరాల సుధాకర్, దర్శనం దేవేందర్, చంద్రకాంత్, నరేశ్, జి హరి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సంపత్ గౌడ్

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సహకరించాలి

మాక్లూర్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాలు సహకరించాలని ఎంపీడీవో లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశానికి ఎంపీడీవో హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన అనేకమంది లబ్ధిదారులు డబ్బులు లేక ముందుకు రావడం లేదని అలాంటి వారిని గుర్తించి మహిళా సంఘాల్లో రుణాలు ఇచ్చి ఆదుకోవాలని మహిళా సంఘాల అధ్యక్షులకు సూచించారు. గ్రామ సంఘం ద్వారా బ్యాంకు లింకేజీతో నిరుపేదలైన లబ్ధిదారులకు అప్పు మంజూరు చేయించి ఇంటి నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గోవిందరావు, ఏపీఎం అనిల్ కుమార్, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

సంక్షిప్తం

మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

రెంజల్: రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందించే సూచనలు, సలహాలు పాటిస్తు అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి వీరాస్వామి సూచించారు. శుక్రవారం నవీపేట్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లు రైతులకు విధిగా రసీదులు అందించాలని, అవసరాలకు అనుగునంగా సరాఫరా చేయాలని సూచించారు. నాగేపూర్ శివారులో వరినాట్లు వేస్తున్న రైతుల పంట పొలాలను సందర్శించారు. మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ ఉన్నారు.

మాక్లూర్‌లో ఆరోగ్యభారత్‌కు స్పందన

మాక్లూర్: ఆరోగ్యభారత్ లక్ష్యంగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఒక్క రోజు ముందు శుక్రవారం మండలంలోని అన్ని విద్యాసంస్థల్లో యోగా కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకుడు గోపూరి ఒడ్డెన్న పర్యవేక్షణలో మాక్లూర్ మండలంలోని పలువురు నాయకులు, విద్యాసంస్థల్లో విద్యార్థులు యోగా చేపట్టారు. నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎం నాయకులు కోరారు. పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ.. పాతబస్టాండ్, అంబేద్కర్, మామిడిపల్లి చౌరస్తా వద్ద ట్రాఫిక్ బాగా ఉంటుందని సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కుతాడి ఎల్లయ్య, నవీన్, కుల్దీప్‌శర్మ, సూరి తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరిన రైతులు

బాల్కొండ: భూభారతిలో దరఖాస్తు చేసుకోవడానికి శుక్రవారం ఆఖరి రోజు కావడంతో మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద రైతులు బారులు తీరారు. ఉదయం కార్యాలయం తెరవక ముందు నుంచే క్యూ లైన్‌లో నిలబడ్డారు. దరఖాస్తుల స్వీకరణలో ఆలస్యం కావడం పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయం వద్ద ఎలాంటి వసతులు ఏర్పాటు చేయక పోవడంపై మండిపడ్డారు.

నీరు వృథా కాకుండా..!


జలాల్‌పూర్‌లో నీటి నిల్వ కోసం కట్టిన నీటి కుండీ

- పంట భూముల్లో నీటి కుండీల నిర్మాణం
- బోరుబావుల నుంచి కుండీలకు నీటి సరఫరా
- ప్రభుత్వం సబ్సిడీ అందించాలని రైతుల వేడుకోలు

బాల్కొండ : పంట భూముల్లో నీరు వృథా కాకుండా ఉండేందుకు రైతులు అనేక ప్రయోగాలు చేస్తున్నారు. కొందరు రైతులు మట్టితో కుండీలను నిర్మించుకుని అందులో ప్లాస్టిక్ టార్పాలిన్ వేస్తుంటే.. మరి కొందరు సిమెంట్ కుండీలను నిర్మించుకుంటున్నారు. ఇలా నిర్మించిన కుండీల్లో బోరు బావుల ద్వారా వచ్చిన నీటిని నింపుతూ పంట భూములకు అందిస్తున్నారు. దీంతో నీటి వృథా కాకుండా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా నీటిని కుండీల్లో రాత్రి వేళల్లో నింపితే ఉదయం పంటకు నీరు అందించే సమయంలో కుండి నీటితో పాటు నేరుగా బోరు నుంచి నీటిని వదులుకుంటు పంటలకు ఎక్కువ నీటి సరఫరా చేసుకుంటున్నారు. ఊట బావుల్లో నీటి లేని రైతులకు ఇది మరింత ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

ప్రభుత్వం సబ్సిడీ అందిస్తే..

పంట భూముల్లో నీటిని అందించేందుకు నిర్మించుకుంటున్న నీటి కుండీల నిర్మాణానికి ప్రభుత్వం సబ్సిడీ అందించాలని రైతులు కోరుతున్నారు. గతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ కుండీలను ప్రభుత్వం నిర్మించింది. రైతు 50 శాతం భరిస్తే ప్రభుత్వం 50 శాతం భరించింది. ప్రస్తుతం కూడా ప్రభుత్వం సబ్సిడీ అందించాలని రైతులు కోరుతున్నారు. ఒక్క నీటి కుండిని నిర్మించేందుకు సుమారు రూ. ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం స్పందించాలని వారు కోరుతున్నారు.

సబ్సిడీపై నిర్మించాలి

పంట భూముల్లో నీటిని నిల్వ చేసుకోడానికి నిర్మించుకునే సిమెంట్ కుండీల నిర్మాణంలో ప్రభుత్వం సబ్సిడీ కల్పించాలి. గతంలో సబ్సిడీ పై నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం ఇవ్వడం లేదు. నీటిని పొదుపుగా వాడుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం స్పందించాలి. – సొంగళి శ్రీనివాస్, రైతు, రెంజర్ల



గ్రామ దేవతలకు జలాభిషేకం



వర్ని: సకాలంలో వర్షాలు పడి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ మోస్రా మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు, ఆలయాల్లో త్రివేణి సంగమం నుంచి తీసుకొచ్చిన గంగాజలాలతో అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న ఆచారాలను గ్రామ క్షేమం కోసం కొనసాగిస్తున్నామని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

నీటి సరఫరాలో అంతరాయం

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని ఆచంపల్లి, శక్కర్‌నగర్ ప్రాంతాల్లో శనివారం నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా శనివారం నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. విషయాన్ని పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని కమిషనర్ కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



వర్ని: మండలంలోని జాకోరాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామంలో 20 మందికి ఇళ్లు మంజూరు కాగా వాటి నిర్మాణ పనులను లబ్ధిదారులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.

బోధన్ ప్రభుత్వాస్పత్రి సమస్యలు పరిష్కరించాలి

బోధన్: బోధన్ ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పట్టణ కేంద్రంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు సీపీఎం జిల్లా, డివిజన్ ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రతినిధి జంబిశెట్టి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. తమ పార్టీ ప్రతినిధి బృందం ఆస్పత్రిని సందర్శించి పరిస్థితులను పరిశీలించామని, ఇక్కడ వైద్యులు, సిబ్బంది, బెడ్స్ కొరత వల్ల రోగులకు సరైన వైద్యం అందడం లేదన్నారు. ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్టీ ఏరియా కమిటీ ప్రతినిధులు ఎస్ కుమార స్వామి, యేశాల గంగాధర్, జంగం గంగాధర్, బాలయ్య, ఎల్లయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జర్మన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇళ్ల పరిశీలన

పెర్కిట్: హైదరాబాద్‌లో జర్మన్ టెక్నాలజీలో భాగంగా ఇంటర్ లాకింగ్ సిస్టంతో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్ణయించిన వ్యయం లోపు పూర్తి చేయడానికి లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వ్యయాలను తగ్గించడానికి హైదరాబాద్‌లో చేపడుతున్న జర్మన్ టెక్నాలజీతో చేపడుతున్న నిర్మాణాలను వినయ్‌రెడ్డి పరిశీలించారు. మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య, నాయకులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, దేగాం శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

రుద్రూర్ : పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 27న సమ్మె చేపట్టనున్నట్లు పోతంగల్ మండల జీపీ కార్మికులు పేర్కొన్నారు. ఈ మేరకు పోతంగల్ ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె నోటీస్‌ను శుక్రవారం అందజేశారు. మూడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అర్జున్, వసురాం, సునీత, రాము, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌పేట్‌లో వైద్య శిబిరం

వర్ని: మండలంలోని చింతల్‌పేట్‌లో ఆరోగ్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరంలో సాధారణ, మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మోస్రా వైద్యాధికారి విజయ్ కుమార్, ఆంథ్రూస్, మేరీ విజయ పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుస్తుల పంపిణీ

బోధన్: ఎస్‌బీఐ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదుగురు పేద విద్యార్థులకు దుస్తువులను స్థానిక రాకాసీపేట బ్రాంచ్ యూనియన్ ప్రతినిధులు పంపిణీ చేశారు. నాగరాజు, రాధిక, లాలయ్య, సుధాకర్, తౌర్యా, ఆనంద్‌కుమార్, బాలచంద్రం, కృష్ణ, నగేశ్‌బాబు, సంజీవ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, ఖైరాన్, రాకేశ్, జ్యోతి, వనిత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ పుస్తకాల అందజేత

బాల్కొండ: మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల గ్రంథాలయాలకు ప్రభుత్వం సరఫరా చేసిన గ్రంథాలయ పుస్తకాలను శుక్రవారం ఎమ్మార్సీ నుంచి ఎంఈవో రాజేశ్వర్ హెచ్‌ఎంలకు అందజేశారు. ఒక్కో పాఠశాలకు 115 పుస్తకాలు అందించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

బోధన్: జిల్లా వైద్యారోగ్యశాఖ ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆఫీసర్ సామ్రాట్ యాదవ్ శుక్రవారం సాలూర పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్‌సీడీ పరిధిలో ఉండే బీపీ, షుగర్, క్యాన్సర్ పేషంట్ల రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీ ద్వారా రోగులకు అందిస్తున్న సేవల తీరును వైద్యుడు రాజ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

దరఖాస్తులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి



రుద్రూర్: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్, మండల పరిషత్ కార్యాలయాలను శుక్రవారం ఆయన సందర్శించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు. ఆన్‌లైన్ చేసిన వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల వివరాలు తెలుసుకున్నారు. మండలానికి 250 ఇళ్లు మంజూరు కాగా 86 ఇళ్లకు మార్కవుట్ ఇచ్చామని, 25 ఇండ్లు స్లాబ్ వరకు నిర్మించగా,47 బేస్‌మెంట్ లెవల్‌లో ఉన్నాయని ఎంపీడీవో వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్‌టౌన్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని శానిటరి ఎస్సై గజానంద్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని 4, 7వ వార్డుల్లో వంద రోజుల కార్యాచర్యణ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. కార్యక్రమాల్లో ఇంజినీర్ పూర్ణమౌళి, వార్డు అధికారులు విజయ్, చరణ్, రాజన్న, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.